# Cotober - 2023

## సేంద్రియ పద్ధతుల్లో పంటల సాగు లాభదాయకం

భాకరాపేట, సెప్టెంబరు 30: సేంద్రియ పద్ధతులలో పంటల సాగు చేయడం లాభదాయకమని 'రాస్-కేవీకే' శాస్త్రవేత్త సుధాకర్ అన్నారు. భాకరాపేటలో శనివారం ఆయన సేంద్రియ పద్ధతుల్లో టమోటా సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులకు బదులు జీవామృతం, పంచగవ్య, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, నీమాస్త్రం, దశపర్ణి కషాయం వంటి సేంద్రియ ఉత్పత్తులతో పంటలు సాగు చేయడం వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు. చీడపీడలు నివారించవచ్చునన్నారు. అనంతరం కషాయాలు, మునగ మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు.

ఈనాడు
epaper.eenadu.net

## వ్యవసాయ డిప్లొమా కళాశాల ప్రవేశానికి చివరి అవకాశం

**రేణిగుంట, న్యూస్‌టుడే:** ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ పరిధిలో నడుస్తున్న రాస్ కేవీకేలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా కోర్సులు చేరటానికి ఈ నెల 11న చివరి మాన్యువల్ కౌన్సెలింగ్ జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల 10వ తరగతి పాస్ లేదా ఇంటర్మీడియట్ ఫెయిలై 18 నుంచి 22 ఏళ్లు వయసున్న విద్యార్థులు ఈ నెల 10వ తేది సాయంత్రం లోపు తమ కళాశాలలో సంప్రదించాలన్నారు. రిజర్వేషన్‌తో సంబంధం లేకుండా ముందు వచ్చిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

Date : 08/10/2023 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo : 04

ఈనాడు
epaper.eenadu.net

ఈనాడు తిరుపతి

**ప్రశ్న జవాబు**

**రేణిగుంట, న్యూస్‌టుడే:** కోడి పిల్లల యాజమాన్యంలో రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన రాస్ కేవీకే పశువైద్య శాస్త్రవేత్త డాక్టర్ అనూష.

**ప్రశ్న:** కోడి పిల్లల యాజమాన్యంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? **- కృష్ణమూర్తి, రైతు, వడమాలపేట మండలం**

**జవాబు:** కోడి పిల్లలను పుట్టిన రోజు నుంచి 4-6 వారాల వరకు కృత్రిమ వెచ్చదనాన్ని తప్పనిసరిగా అందించాలి. దీని కోసం బల్బులను అమర్చవచ్చు. కోడి పిల్లలను బ్రూడింగ్‌లో పెట్టకముందే నేల మీద వరి పొట్టు లేదా రంపపు పొట్టు 1.5 అంగుళాల మందంతో పోసి దాని మీద న్యూస్‌పేపర్‌లు పరిచి తర్వాత కోడి పిల్లలను వదలాలి. పిల్ల దశలో మేత 24 గంటలు అందుబాటులో పెట్టాలి. ప్రతి వారం బ్రూడింగ్ రూమ్ ఉష్ణోగ్రత 5 డిగ్రీల చొప్పున తగ్గిస్తుకుంటూ రావాలి. మేత నీటి తొట్టెలను రోజు శుభ్రం చేసి మొదట 3 రోజులు ఖనిజ లవణాల మందును తాపించి తర్వాత సమయాను సారం టీకాలు వేయిస్తే మరణాల శాతం తక్కువగా ఉంటుంది.

**- డాక్టర్ అనూష, పశువైద్య శాస్త్రవేత్త, రాస్ కేవీకే, రేణిగుంట మండలం**

Date : 17/10/2023 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net



## నులిపురుగులపై అవగాహన అవసరం

**ప్రశ్న జవాబు**

Date : 03/10/2023 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo : 02

## కలుపు మందుల వాడకంపై శిక్షణా తరగతులు....




రేణిగుంట అక్టోబర్ 16 దీక్ష సాక్షి

రేణిగుంట మండలం చైతన్య పురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో గ్లైఫోసేట్ కలుపు మందు వినియోగం పై శిక్షణా అవగాహన కార్యక్రమాలు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయి. రాస్ కృషి విజ్ఞాన కేంద్ర రేణిగుంట(తిరుపతి),వ్యవసాయ సాంకేతిక వినియోగ పరిశోధనా సంస్థ హైదరాబాద్ సహకారంతో తిరుపతి , చిత్తూరు జిల్లాకు చెందిన పురుగు మందు షాపుల యజమానులకు, వ్యవసాయ విద్యార్థులకు వివిధ పంటలలో కలుపు మందుల వాడకం, పిపిఈ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మూడు రోజులు శిక్షణ ఇస్తున్నారు. ఆదివారం జరిగిన సదస్సులో శాస్త్రవేత్త డా. వి. దివ్య మాట్లాడుతూ గ్లైఫోసేట్ కలుపు మందు, వివిధ రకాల కలుపు మొక్కలను సమూలంగా నివారిస్తుందని తెలిపారు. గ్లైఫోసేట్ కలుపు మందు ఉపయోగాలు, కలుపు నివారణకు ఎంత మోతాదు వాడాలి , పిపిఈ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించడం కల్పించారు. గ్లైఫోసేట్ మందును కేవలం పంట పొలాలు సాగు చేయని ప్రాంతాలలో రైల్వే స్టేషన్, విమానాశ్రయాలు , పారిశ్రామిక పరిసరాల చుట్టూ కలుపు నివారణకు మాత్రమే వాడాలని, కలుపు మందు వాడేటప్పుడు చేతులకు , కళ్ళకు రక్షక తొడుగులు వేసుకొని మాత్రమే వాడాలని తెలిపారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డా. శ్రీనివాసులు జిల్లాలోని రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం చేస్తున్న వివిధ కార్యక్రమాలను, వివిధ ప్రదర్శన క్షేత్రాల గురించి క్లుప్తంగా వివరించారు, గ్లైఫోసేటు కలుపు మందు పై శిక్షణా కార్యక్రమం మూడు రోజుల పాటుజరుగుతుందని,శిక్షణఅనంతరం శిక్షణలో పాల్గొన్న వారికి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వనున్నారు.

ABN ఆంధ్రజ్యోతి

## చిరు ధాన్యాల వంటల పోటీలు



మహిళలకు బహుమతులు ప్రదానం చేస్తున్న అధికారులు

నింద్ర, అక్టోబరు 10: తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చిరు ధాన్యాలతో వివిధ రకాలైన వంటల పోటీలను నింద్ర మండలంలోని ఎంకే కండ్రిగ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేశారు. చిరు ధాన్యాలతో తయారు చేసుకో కలిగే వంటకాలు, వాటిలోని పోషక విలువలు, అంతర్జాతీయ చిరు ధాన్యాల గురించి మండల కేంద్ర శాస్త్రవేత్త డా.ఎస్.శ్రీనివాసులు తెలియజేశారు. మహిళలు రాగులు, సజ్జలు, కొర్రలతో వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయుడు, గ్రామ సర్పంచ్, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు మహిళలు తయారు చేసిన వంటలను రుచి చూసి ఐదుగురిని విజేతలుగా ప్రకటించారు. విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు చిరు ధాన్యాల పోషక విలువలు, వంటకాల ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

## మెప్మా దందాలపై కమిషనర్ విచారణ చేపట్టాలి

ఈనాడు
epaper.eenadu.net

## కలుపు మందు వినియోగంపై శిక్షణ



Date : 16/10/2023 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo : 04

## పోషకాహార తోటల పెంపకం చేపట్టాలి



వడమాలపేట, అక్టోబరు 16 ప్రభాతవార్త: పోషకాహార పంటల పెంపకానికి రైతులు ప్రాముఖ్యత నివ్వాలని రాస్ గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీలత కోరారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని కాయంపేటలో మహిళలకు పోషక ఆహారం, చిరు ధాన్యాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా మహిళలు ఇంటి ఆవరణ, పెరడు, ఖాళీ స్థలాల్లో పోషక విలువలు మెండుగా లభించే ఆకు కూరలు, కాయకూరల పంటలు వేసుకోవాలని కోరారు. ఆహార భద్రత, నీటి ఆదా, నీటి ప్రాముఖ్యత, వాతావరణ పరిశుభ్రత, సేంద్రియ పంటల సాగు విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వడమాలపేట మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు అవగాహన



మామిడి రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త సుధాకర్

**భాకరాపేట:** వర్షాధార మామిడిలో హైడ్రోజెల్ వాడకంతో మొక్క మొదలలో ఎక్కువ రోజులు తేమశాతం ఉంటుందని రాస్ ఉద్యానవన శాస్త్రవేత్త పీఎస్ సుధాకర్ తెలిపారు. గురువారం చిట్టెచెర్ల పంచాయతీ పరిధిలోని మామిడి రైతులకు రాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క మామిడి చెట్టుకు పూసా హైడ్రోజెల్ గుళికలను 125 గ్రాములు చొప్పున వేయాలని సూచించారు. దీంతో బెట్ట పరిస్థితుల్లో కూడా చెట్టు త్వరగా చిగుళ్లు వేసి మంచి పూతకు వస్తుందని తెలిపారు.



## సమగ్ర సస్యరక్షణతో తెగుళ్ల నివారణ

**రేణిగుంట:** సమగ్ర సస్యరక్షణతో ఎండు తెగులు, ఆకు మాడు తెగులు, వైరస్ తెగుళ్లను సమర్థవంతంగా నివారించుకోవచ్చని రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం కేవీకేలో టమాటాలో ఆకుమాడు తెగుళ్ల యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అర్క, అబేద్ టమాటా రకం నారు మొక్కలను ప్రదర్శన క్షేత్రాలకు ఉచితంగా పంపిణీ చేశారు. కేవీకే శాస్త్రవేత్త సుధాకర్, వెదురుకుప్పం, చిన్నగొట్టిగల్లు మండలాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు మొక్కలు అందజేస్తున్న శ్రీనివాసులు

epaper.eenadu.net

Main Edition ▾ | TIRUPATI ▾ | SUN N

తాజా Hamas: తక్షణం ఖైదీల మార్పిడికి మేం

▶ ఉచిత పశువైద్య శిబిరానికి స్పందన

..**రేణిగుంట:** రాస్ ఆధ్వర్యంలో మండలంలోని వెంకటాపురంలో చేపట్టిన ఉచిత పశువైద్య శిబిరానికి స్పందన లభించింది. రేణిగుంట ప్రాంతీయ పశువైద్యాధికారిణి స్రవంతి, రాస్ కేవీకే పశువైద్యాధికారిణి అనూష పశువులకు, జీవాలకు, ఆవులకు సంబంధించి పరీక్షలు చేసి మందులను అందజేశారు. రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, రాస్ అధికారి వెంకటేష్ పాల్గొన్నారు.

ఈనాడు

epaper.eenadu.net

## పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ

రేణిగుంట, న్యూస్‌టుడే: రైతులు ఒక్క వ్యవసాయ పంటల సాగుపైనే ఆధార పడకుండా అనుబంధ రంగాలైన కోళ్లు, గొర్రెలు, పాడి పశువుల పెంపకంపై అవగాహన కలిగి అదనపు ఆదాయం పొందవచ్చని రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.శ్రీనివాసులు తెలిపారు. సోమవారం రాస్ కేవీకేలో రేణిగుంట, శ్రీకాళహస్తి మండలాలకు చెందిన 35 మంది రైతులకు పెరటికోళ్ల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇలా చేయడంతో అనేక లాభాలు ఉంటాయన్నారు. అనంతరం కేవీకే పశువైద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ అనూష పెరటికోళ్ల పెంపకానికి అనువైన వివిధ రకాల కోళ్లు, వాటి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషణ, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం శాస్త్రవేత్తలు, రైతులు కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి కేవీకే పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆత్మ ఉప సంచాలకుడు రత్నప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ ఇస్తున్న రాస్ కేవీకే శాస్త్రవేత్తలు

Date : 31/10/2023 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo : 04